# నైట్ ఫ్రెండ్



అతను కవి, గాయకుడు. రోజా కో గంట సేపు అతనితో నాకు స్నేహం. అదీ రెండు నెలలు మాత్రమే. అయినా నేటికీ నే నతన్ని మరిచిపోలేకుండా ఉన్నాను. ఎందుకని? ఎవరికీ చెప్పుకోలేని వేదనతో, జీవితంలో ఎప్పటికైనా, ఎక్కడైనా తటస్థపడతాడా, లేదా అని నిరంతరం యోచిస్తూ, ఎదురు చూస్తున్నానెందుకని?

పన్నెండేళ్ల కిందటి సంఘటన—

రోజూ రాత్రి ఏడయ్యేసరికి పార్కు చేరుకోవడం, ఓ మూడుగంటలసేపు అక్కడ గడపడం నా అలవాటు. "అంత కాలాన్ని ఎలా గడుపుతుండేవాడివి? రేడియో వింటూనా? స్నేహితులతో మాట్లాడుతూనా?" అని ప్రశ్నిస్తే దానికి నా సమాధానం—"రేడియోపైన ధ్యాసే

ఉండేదికాదు. నాకు స్నేహితు లెవరూ లేరు. ఆ మూడు గంటలూ నాలో నేనే ఆలోచించుకుంటూ, మాట్లాడుకుంటూ గడిపేవాడిని" అని.

ఆ రోజు—ఎనిమిది దాటుతున్నది. పరిసరాలలో ఎవరూ లేరు. ఆ బెంచీకి నే నొక్కణ్ణే. ఎవరో వచ్చారు.

"చూడండి!"

నా ధ్యానంలోనుంచి మళ్ళీ చూశాను. ఎవరో వ్యక్తి నా ఎదట నిలుచుని ఉన్నాడు.

"మీ దగ్గర అగ్గిపెట్టె ఉందా?" అడిగాడు.

ఉందన్నట్టు తల ఊపి, జేబులోనుంచి తీసి ఇచ్చాను.

అతను అగ్గిపెట్టె అందుకుని తెరిచి, "ఒక్కటే ఉంది" అన్నాడు.

"ఫర్వాలేదు. కాల్చండి."

వెలిగించుకున్నాడు. అగ్గిపెట్టె పారేసి నేను కూర్చున్న బెంచీమీదే ఆ చివర కూర్చున్నాడు.

"కాలుస్తారా?" అన్నాడు సిగరెట్ పాకెట్ అందిస్తూ.

"ఊహూఁ."

"సరే." సిగరెట్ పాకెట్ జేబులో పెట్టేసుకున్నాడు. తర్వాత మౌనం. అతను అటు తిరిగి శూన్యంలోకి చూస్తూ ఉండిపోయాడు.

అతని సిగరెట్టు పూర్తి అయి, పారేయబోతుంటే, "ఉండండి" అని, నా జేబులోనుంచి సిగరెట్టు తీశాను. అతను అందించిన పీకతో దాన్ని ముట్టించుకుని ఆ పీక పారేసి, నా సిగరెట్టు రెండు దమ్ములు పీల్చి అడిగాను:

"మీరేం చేస్తున్నారు?"

"శూన్యంలోకి చూస్తూ ఆలోచిస్తున్నాను" అన్నాడు.

నవ్వినా నవ్వాను. "ఇప్పుడుకాదు. ఎప్పుడూ."

"ఎప్పుడూ అంతే" అన్నాడు నిట్టూర్చి.

"అంటే మీరు...."

"నిరుద్యోగిని."

"ప్చ్!" సానుభూతిగా నిట్టూర్చాను.

"ఏం చదువుకున్నారు?" అడిగాను. "నీ కెందుకు? నువ్వేమన్నా ఉద్యోగ మిస్తావా, లేదా ఇప్పించగలవా?" అని అడుగుతారేమో? ఏమీ చేయనివారైనా అందరూ ఎందుకడుగుతారో, నేనూ అందుకే అడిగాను. అంతే.

"బి. ఎ. మొదటిపార్టు పోయింది" అని చెప్పాడు.

ఆ వెంటనే "మీరు?" అని అడుగుతాడేమో అనుకున్నాను. అడిగితే ఏంచెప్పాలి? అన్న సిగ్గుతో సతమత మయ్యాను కూడా. ఎందుకంటే నేను మెట్రిక్యులేట్‌ను మాత్రమే. కాని అతను అడగలేదు.

"మీ స్వగ్రామమేది?" అడిగాను.

"బందరు."

"మీది?" అని అడుగుతాడనుకున్నాను. అడగలేదు.

"మీ పేరు?" నేనే అడిగాను.

ఎవరు ఎవరికి చేసినా సహాయం సహాయమే పొందడానికి పలువురు సిద్ధం. చేయదలుచుకొన్నవారికి, చేసేవారికి అవకాశం ఎంతైనా ఉంది. అదొక ధర్మంగా, కర్తవ్యంగా పరిగణించి, ప్రతిఫలాపేక్ష లేకుండా సహాయంచేసే ఉత్తములూ ఉన్నారు. కాని, ఎలాంటి సందర్భంలోనూ చేయి చాచనివారితో ఎలా వ్యవహరించాలి ?

"శరత్." అంతే. తిరిగి ప్రశ్నవేయలేదు.

"మీకుటుంబం ఇక్కడే ఉందా?" అడిగాను.

"ఆఁ."

"వారేం చేస్తుంటారు?"

"ఎవరు?"

"మీ నాన్నగారు?"

"వారు లేరు."

"పోనీ, అమ్మగారు?"

"వారూ లేరు."

"మరెవరు, మీ కుటుంబ యజమాని?"

"అక్కగారు."

"వారేం చేస్తుంటారు?"

"ట్రెయినింగు స్కూల్లో టీచరు."

"మీ తమ్ముళ్ళు ఏం చదువుతున్నారు?" ఉన్నారో, లేదో తెలియదు. అయినా అడిగాను.

"ఒకడు పి. యు. సి., మరొకడు ఫిఫ్తు ఫారం, ఇంకొకడు ఫస్టుఫారం."

"అంటే, మీ అక్కగారి సంపాదన ఒక్కటే నన్నమాట, మీ అందరి జీవనాధారమూ?" అడిగాను. ఏదయితే నా కెందుకు, నిజానికి? కానీ, నా తత్వమే అంత. చెప్పేవాడు ఉండాలే గాని, అడగడానికి నాకేమీ సంకోచమూ, సిగ్గూ ఉండవు. తెలిసి చేసేది ఏమీ లేకపోయినా, అన్నీ అడిగేస్తాను, ఎవరినైనా సరే.

"అవును" అన్నాడతను.

"చాలా కష్టమండీ. వందరూపాయలతో ఇన్ని జరగాలంటే మాటలేంకాదు. ఇంటద్దెలే పోయాలి—నలభైలూ, యాభైలూ" అన్నాను.

"అవును. మా ఇంటికి ముప్పై రూపాయలు అద్దె" అన్నాడతను.

తర్వాత ఇంకేం అడగడానికీ నాకు తోచలేదు. అతనూ మాట్లాడలేదు. కాస్సేపయిన తర్వాత లేచాడతను.

"తొమ్మిదయినట్టుంది!" అన్నాడు.

వాచి చూశాను. అయినట్టుండేమిటి? కరెక్టుగా తొమ్మిదయింది.

"అప్పుడేనా?" అన్నాను.

"ఆకలవుతూంది" అన్నాడతను నవ్వి.

"భోజనంచేసి రాలేదా?"

"లేదు. మీరు?" అన్నాడు. ఇప్పుడు వచ్చింది అతనినుండి ప్రశ్న.

"భోజనంచేసే వస్తుంటాను" అన్నాను.

"సరే, నేను వెళతాను" అని అతను వెళ్ళిపోయాడు. నేను ఉండిపోయాను. ఆ తర్వాత అతని గురించి ఏమంత ఆలోచించలేదు. పాపం, పేదవాడు, నిరుద్యోగి! అనుకున్నాను. నేనేమీ ధనికుణ్ణి కాను. నేనూ పేదవాడినే. అయితే చిన్నదో, పెద్దదో ఉద్యోగమంటూ చేస్తున్నాను. అతనిలాంత పెద్ద కుటుంబమూ కాదు నాది. ఒక్కరి సంపాదనతో రోజులు గడపడం నాకే ఎంతో కష్టంగా ఉంది. అలాంటప్పుడు వారికెంత కష్టంగా ఉంటుంది? అనుకున్నాను. అంతే.

మర్నాడు అదే వేళకు వచ్చాడతను, అదే మాటతో. అగ్గిపెట్టె ఇచ్చాను. సిగరెట్టు వెలిగించుకుని కూర్చున్నాడు. ఆ రోజు మేమేమీ మాట్లాడుకోలేదు. ఉద్యోగంకోసం ఎక్కడెక్కడ ప్రయత్నిస్తున్నదీ అడిగాను. ఆ ఫలించని ప్రయత్నాల గురించి చెప్పుకువచ్చాడు. అంతే. ఆ మర్నాడు అతను రాలేదు. అతనో వ్యక్తికి ట్యూషను చెబుతున్నాడట. వారి పనిమీద ఆ సాయంకాలం ఎక్కడికో వెళ్ళవలసి వచ్చిందట. తిరిగి వచ్చేసరికి పదయిందట. అందుకే రాలేదు. తర్వాత రోజూ వస్తుండేవాడు. ఏవేవో చెబుతుండేవాడు. నేను వినేవాడిని. కాని నా గురించి మాత్రం అతనెప్పుడూ అడగలేదు. నేను చెప్పలేదు కూడా. మరో తమాషా. నా పేరే అతనికి తెలియదు! తెలియదని నాకూ తెలియదు!

మా పరిచయం ప్రారంభమయి, అప్పటికి పది హేను రోజులవుతుంది. ఆ రోజు నేను చాలా ఆలస్యంగా పార్కుకు వెళ్ళాను. అతను మామూలు ఎప్పుడూ సరిగా ఎనిమిదయేసరికి వస్తుండేవాడు. తొమ్మిదయేసరికి "తొమ్మిదయినట్టుందే" అని లేస్తుండేవాడు. మా బెంచీ ప్రాంతంనుండి పాట వినవచ్చింది. అతను పాడుతున్నాడని నే ననుకోలేదు. ఎవరో కూర్చుని పాడుతున్నారనుకున్నాను. కాని దగ్గరికి చేరేసరికి అతనే పాడుతున్నట్టు గ్రహింపు అయింది.

"మీరు పాడతారా?" అడిగాను, పాట విని కూడా.

"ఆఁ" అన్నాడతను.

"సరిగ్గా వినలేదు. మళ్ళీ పాడండి" అన్నాను కూర్చుని. అతను పాడాడు. ఆ కంఠంలో ఎంతటి మార్దవ మాధుర్యాలు నిండిఉన్నయో, పాట సాహిత్యంలోనూ అంత భావ గాంభీర్యం నిండి ఉంది. ముగ్ధుణ్ణయిపోయాను.

"పాట చక్కగా ఉంది. ఎవరు వ్రాశారు?" అని అడిగాను.


"నేనే" అన్నాడతను. విస్మయంగా చూశాను.

"మీరు గాయకులేకాక, కవులు కూడానా?" అన్నాను.

ఎ. సర్వేశ్వరరావు



నల్లులను చంపును
ఏ.జీస్
బక్సేలిన్-20
సాగ్‌సన్స్ కెమికల్ కో., మద్రాసు-21.





రాజా టాల్కమ్ పౌడరు

అందాన్ని ఇచ్చే ఉత్తమమైన టాల్క్. సున్నితమైన సువాసనతో అందరికి ఆకర్షణీయమైనది. పసిపాపల శరీరాలకు ఇది ఒక ప్రత్యేకత.

తేలికగా బట్టలు ఉతుకుటకు: రాజా బార్ సోప్
దివ్యమైన స్నానమునకు: రాజా కస్తూరి సోప్
పెద్ద స్టోరులన్నింటిలో దొరుకును.
మణ్యం & కంపెనీ, బెంగుళూరు

GP

పెద్దలకు మాత్రమే!!
దాంపత్య జీవితంలోని బలహీనత గూర్చి మీకు చింతపడవదు



జీవన స్పెషల్

రుచియైన ఆయుర్వేద టానిక్, ఉత్తమ గుణములు కలది. కోల్పోయిన శక్తిని చేకూర్చి మీ దాంపత్య జీవితాన్ని ఆనందమయంచేస్తుంది. స్త్రీలు ప్రసవానంతరం "జీవన స్పెషల్" సేవించిన, యౌవనులుగా నుందురు.

ఎక్కువ ఫలితానికి:

పాలు వాడటం మంచిది — కావలసినంత దేహ వ్యాయామము చేయవలెను—గుడ్లు వాడరాదు. ముఖ్యగమనిక: జీవనస్పెషల్ మీ దేహాన్ని తొందరగా పోషించు శక్తిగలది కాబట్టి మూడు వారములు సేవించిన తర్వాత ఒక వారంరోజులు మానివేయుట చాల అవసరం. లేనియెడల లావై పోదురు. లేక దాంపత్యవాంఛ అధికమగును. ఆరోగ్యం, బలంచేకూరిన వెంటనే మానివేయవలెను. ఆరోగ్యవంతులు పెళ్ళికానివారు "జీవన స్పెషల్" ఉపయోగించరాదు. 450 గ్రాములప్యాకింగ్‌లో లభించును. ధర రు. 10— ప్యాకింగ్ & పోస్టేజి అదనం. సగం ధర ముందుగాపంపవలెను. మిగత ధరకు వి. పి. పి. ద్వారా పంపబడును. విదేశ మరియు మిలిటరీ ఆర్డర్లతో పాటు రు. 13 — పంపవలెను. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను.

*Orders to:* **Jeevamritham Oushadha Sala,**
**CALICUT-1. (S. India)**
**Chief Physician: Dr. K. N. RAMDASS** **Phone: 3607 & 2419**


# నైట్ ఫ్రెండ్

"కాను."

"కాక?"

"ఏవో గేయాలూ, కథలూ వ్రాసినంతలో కవయిపోయినట్టేనా?"

"ఎందుకు కారు?"

అతను జవాబు ఇవ్వలేదు. నవ్వి ఊరుకున్నాడు.

"మీ కన్నది—దొంగతనం చేసినంతలో, దొంగయిపోతాడా—అన్నట్టుంది" అన్నాను.

"ఉహుం. అది వేరు, ఇది వేరు."

"ఎలా అవుతుంది?"

"వ్యాకరణం ముందు వేసుకుని నానా పాట్లూ పడి నాలుగు ఉత్పలమాలలు వ్రాసేవాడూ, ఆశువుగా శార్దూలాలు చదివేవాడూ, ఏవో నాలుగు గేయాలు వ్రాసేవాడూ, కావ్యాలు వ్రాసేవాడూ అందరూ కవులే అయితే ఇక భేదం ఏమిటి?" అన్నాడు. దానితో నా నోరు మూతపడిపోయింది. ఆ భేదం వివరించే సామర్థ్యంకాని, ఆ అందరినీ ఒకటిగా సమర్థించే శక్తి యుక్తులుగాని నాలో లేవు. అందుకే ఇక వాదించదలుచుకోలేదు.

"పోనీండి, ఆ విషయాలేమీ నాకు తెలియవు. కాని, మీరు వ్రాసింది ఇదొక్కటేనా, ఇంకా ఏమన్నా వ్రాశారా?" అని అడిగాను.

"చాలా వ్రాశాను."

"కథలు, గట్రా వ్రాస్తుంటారా?"

"ఉహుం. వాటి జోలికి ఇంకా పోలేదు."

"ఎప్పుడు పోతారు?"

"చెప్పలేను. పోనేమో?"

"ఎందుకని?"

"చెప్పలేను."

"పోనీ, ఈ గేయాలనైనా పత్రికలకు పంపారా?"

"పత్రికలవాళ్ళు గేయాలు వేసుకోరు."

"అసలు మీరు పంపారా?"

"పంపాను."

"ఏమయింది?"

"తిరిగి వచ్చేశాయి."

"ప్చ్!" నిట్టూర్చాను. ఆ రోజు అంతటితో గడిచింది. మర్నాడు రెండు మూడు పాటలు పాడాడు. కేవలం గేయరచనే కాదు, స్వరరచనా అతనిదే. చక్కని సాహిత్య సంగీత సమ్మేళనం.

"సంగీత సాహిత్యాలలో మీ ప్రజ్ఞ చూస్తుంటే నా కేమనిపిస్తున్నదో తెలుసా? మీరేగాని ఏదన్నా సినిమాకి పనిచేస్తే కేవలం మీ పాటలతోనే అది బాక్సాఫీసు హిట్టయి కూర్చుంటుంది" అన్నాను.

"అవును."

"అయితే అలాటి ప్రయత్నం ఎందుకు చేయకూడదు?" అడిగానేగానీ, చేసే ఉంటాడని అనుకున్నాను. కాని ఫలితాలే చాలా దారుణంగా ఉంటున్నాయి.

"చేశాను" అన్నాడు.

"ఏం చేశారు?" ఆసక్తిగా అడిగాను.

"ఒకసారు ఒక ప్రఖ్యాత సంగీత దర్శకుణ్ని కలుసుకోవడం సంభవించింది. రెండు పాటలు పాడి వినిపించాను. ఒకటి ఫక్తు భైరవి రాగం, మరొకటి మధ్యమావతిఛాయలో కూర్చింది. విని మెచ్చుకున్నాడు. అయినా అప్పటికి తనేమీ చేయలేననీ, అవకాశంకోసం ప్రయత్నించగలననీ, ఫలిస్తే కబురుపంపి సాయపడతాననీ అన్నాడు. సరే నన్నాను. తర్వాత అతను సంగీత దర్శకత్వం వహించిన చిత్రంలో ఓ రెండు పాటలు నావి వినిపించాయి. అయితే సాహిత్యం నాదికాదు. కాని వరసలు ఆ నాడు నేనతనికి పాడి వినిపించినవే."

"మరి మీరేం చేశారు, అప్పుడు?"

శుష్కహాసం చేశాడు. "ఏం చేయగలను? విని ఉసూరుమని ఊరుకున్నాను. అయితే పరోక్షంగానైనా నాప్రజ్ఞపైకి వచ్చి, నలుగురిని మెప్పించినందుకు సంతోషించాను."

"బలేవారు."

"ఆ తర్వాత వేరేపనిమీద మద్రాసు వెళ్ళినప్పుడు అతన్ని కలుసుకుందామని వెళ్ళాను."

"కనిపించాడా?"

"ఆ. కనిపించి, తర్వాత మాట్లాడుకుందాం, ఉండమని చెప్పి వెళ్ళిపోయాడు. ఎక్కడో ఔట్ డోర్ షూటింగుఉందట. అక్కడి పని చూసుకుని వారం రోజుల్లో తిరిగి వచ్చాడు. ఉండమన్నాడు కదా అని, అతనికోసమే అన్నాళ్ళు ఉన్నా నక్కడ, నాకే పనీ లేకపోయినా."

"మీ పాటలను గురించి అడిగారా?"

"ఆ."

"ఏమన్నాడు మహానుభావుడు?"

"ఆ నాడు నన్ను కలుసుకున్న దగ్గరనుంచీ నా గురించే ఆలోచిస్తున్నాడట. అప్పటి తన చిత్ర నిర్మాతతో చెప్పి చూశాడట. ఇప్పుడు కాదు, తర్వాత చూద్దాం—అన్నాడట అతను. మచ్చుకు చూపిద్దామని నా వరసలు రెండూ వాడాడట. చిత్రంలో ఆ రెండు పాటలే హిట్ అయ్యాయి. అప్పటినుండీ ప్రతి నిర్మాతతో నా గురించి చెబుతూనే ఉన్నాడట. కాని ఎవరూ ఏమీ అనడం లేదట. ఏమన్నా అంటే కబురుచేస్తాననీ, నన్ను వెళ్ళిపొమ్మనీ చెప్పేశాడు."

"వహ్వా!"

"వచ్చేశాను" అని నిట్టూర్చాడు.

"మరెవరినీ కలుసుకోలేదూ?"

"కలుసుకున్నాను. అతని సలహాతోనే ఇద్దరు ముగ్గురు నిర్మాతలనూ, దర్శకులనూ, గ్రామఫోను కంపెనీ వాళ్ళనూ కలుసుకున్నాను. కాని ఎక్కడా నా అదృష్టం బాగులేదు. కాని, ఓ సినీ రచయిత" అని ఆగి, సిగరెట్ పాకెట్టు తీశాడు.

"ఊఁ! అతనేమన్నాడు?" ఆదుర్దాగా అడిగాను, అతనందించిన సిగరెట్టు అందుకుని అగ్గిపెట్టె తీస్తూ.

సిగరెట్టు వెలిగించుకుని, "నేను వ్రాసిన గేయాలు, పద్యాలు చూసి, పాడించి విని, అవి తనకిచ్చేస్తే పదిహేను రూపాయలిస్తానన్నాడు. అంటేతిరుగు ప్రయాణానికి టిక్కెట్టన్నమాట!"

"అయితే ఏం చేశారు? ఇచ్చేశారా?"

"ఆ." దిమ్మెరపోయాను.

"ఛ ఛ! ఎంతపని చేశారు! వాటి విలువ మీకూ అంతే ననిపించిందా?" చాలా బాధపడ్డాను.

"విలువ!" శుష్కహాసం చేశాడు. "అంతకన్నా విలువైనవే చెత్తకాగితాలకింద అణాకీ, బేడకీ అమ్మేశాను. నయమే, దీనికి ఇదన్నా వచ్చింది."

"హ్రూఁ." ఒక్క నిమిషం ఇద్దరం నిశ్శబ్దంగా ఉన్నాము. తర్వాత అడిగాను: "అయితే అవి ఏమయినట్టు? ఏ చిత్రంలోనయినా వినిపించాయా?"

"లేదు. ఇంకా వినిపించలేదు. నెమ్మదిగా వస్తాయి, ఒక్కటొక్కటే. ఎప్పుడు వస్తేనేం—ఇక అవి మనవి కావుగా?" అన్నాడు.

నా కెంతో కష్టమనిపించింది అతని స్థితికి. ఎంత గొప్ప కళాకారుడితను! కాని ఎందుకలా ఇతని సామర్థ్యమంతా వ్యర్థమై పోతున్నది? ఏదో ఒక అలంబన ఉంటేనేగాని, కళకూ విలువ లేదా?

ఆ రోజు మొదలు, ప్రతి రోజూ మా మధ్య వేరే మాటలేమీ ఉండేవికావు. అతను పాడుతుండేవాడు. నేను వింటుండేవాడిని. మధ్య మధ్య ఆ పాట వ్రాసే తరుణంలో అతను పొందిన అనుభూతుల గురించీ, ఆ తర్వాత పడ్డ ఆవేదన గురించీ అతను చెబుతుండేవాడు. పాటలు విని ఎంత ఆనందం పొందేవాడినో, వాటి ప్రభావం, ఫలితం సరిచూచుకొని అంత ఆవేదన పొందేవాడిని. అప్పుడు నా దగ్గరేగాని డబ్బుఉంటే వెంటనే ఓ చిత్ర నిర్మాణం తలపెట్టి కథ, మాటలు, పాటల రచన, సంగీత దర్శకత్వం, నాయకుని పాత్ర అతనికే అప్పగిద్దామన్నంత ఉద్రేకం వచ్చేది. ఇక ఆ చిత్రం రాష్ట్రపతి పతకాలేకాదు, అంతర్జాతీయ ఖ్యాతినీ ఆర్జించ గలదన్నది నిస్సందేహమనిపించేది. కాని ఆ స్తోమతు మనకు లేదని తెలిసి, చప్పున ఆ ఉద్రేకాన్ని చల్లార్చుకొనేవాణ్ణి.

ఒకనాడు—

ఆ రోజుకు మాకు పరిచయమయి రెండు నెలలవుతుంది. ఎంత పరిచయమైనా రాత్రులు ఆ ఒక్కగంట మాత్రమే. పగలు ఎవరెవరమో? అదే ఆఖరి రాత్రి కూడా. అతను వచ్చాడు. సిగరెట్టు కాల్చుకుంటూ కాస్సేపు మౌనంగా ఉండిపోయాడు. తర్వాత అన్నాడు—"రేపు నాకో ఇంటర్వ్యూ ఉందండీ" అని.

"అలాగా! ఎక్కడేమిటి?" సంతోషంగా అడిగాను.

"సుజనా డ్రగ్స్‌లో."

ఉలిక్కిపడ్డాను. "క్లార్కుపోస్టుకేనా?" అడిగాను.

"అవునండీ. చాలా చక్కటి ఉద్యోగం. జీతం


## నైలన్ సిల్కు చీరలు

ఉత్తమ రకపు కొత్త డిజైను నైలన్ సిల్కు చీరెలు తెప్పించుకొనండి. శుద్ధమైన పెద్ద జరీ అంచు చీరె ఒక్కొక్కటి రు. 40/— చిన్న జరీ అంచుది రు. 27/—జరీ అంచులేనివి రు. 24/— ఉతికినవిూదట ఇది కేవలం సాఫీగా ఉంటుంది. 50 చీరెలు స్టాకు ఉంచుకొనగల స్టాకిస్టులు, సేల్సుమెన్ కావలెను. దిగువ అడ్రసుకు వ్రాయండి

P. K. SESHAGIRI RAO,
P.O. Mandya, Mysore State.



## అ భి సా రి క

ఆంధ్ర పాఠకుల ఆదరాభిమానాలను పొందిన మాసపత్రిక. ఎన్నో శాస్త్రీయ విషయాలకు గృహ సమస్యలకు వ్యక్తిగత సమస్యలకు ప్రాధాన్యతనిచ్చే మాసపత్రిక

సంవత్సర చందా రు. 7—20.
విడిప్రతి 60 పైసలు.
లేనిచోట్ల ఏజెంట్లు కావలెను.
**అభిసారిక : సామర్లకోట (ఆంధ్ర).**





మీదురద బాధను ఒక్క రోజులో పోగొట్టవచ్చు. దురదలు, గజ్జి, తామర, కురుపులు, గాయాలు, దెబ్బతగిలిన వ్రణాలు, మొటిమలు. క్లోరోఫిల్ కలసిన జర్మెక్స్ వల్ల నులువుగా మానిపోతవి. - ఇది చర్మం కుళ్లిపోకుండా నివారిస్తూ, వ్యాధిని నిర్మూలించే గొప్ప గుణం కలిగిన అంజనం. జ్ఞాపకం వుంచుకోండి: జర్మెక్స్‌మంట పుట్టించేది కాదు, మచ్చ పడనివ్వదు.





మంచి పుస్తకాలు
జీవిత రహస్యాలు:- మీ దాంపత్యసుఖానికి
అనేక కామ సూత్రాలు :- ......రూ 3-50.
యువతి - స్త్రీలను గురించి. అనేక-
కుతూహల విషయాలు.........రూ 3-50.
సంతానము:- గర్భనిరోధానికి 60 నవీన
సులభ మార్గాలు...............రూ. 3-50
పోష్టు ఖర్చులు చితం. క్రింది ఎడ్రస్సుకు వ్రాస్తే
వి. పి. పోష్టుద్వారా మీయింటికి పంపబడును.
దేశసేవ ప్రచురణలు, ఏలూరు, (ఆంధ్ర)

పండిత
డి. గోపాలాచార్యులవారి
జీవామృతం
ఆరోగ్యానికి బలానికి
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు-17

రోజంతా తాజాగా ఉండుటకు
మీ కుటుంబములోని వారందరికీ పొదుపైనదీ
అన్నిటికీ పనికివచ్చే ప్రొటెక్స్ టాల్క్






ప్రొటెక్స్ పౌడరు మనోహరమైన సువాసన గలది మరియు శ్రేష్ఠమైనది. ఈ పౌడరు కుటుంబములోని వారందరూ ఉపయోగించుటకు దివ్యముగా ఉంటుంది. దీనిని వాడుకొని ఆడ వారు సున్నితమైన సువాసన వెదజల్లుతూ కవోత్సాహముతో ఉంటారు, వెలాకైన మగ వారు సేదదీరి ఉపశమనము పొందుతారు. పిల్లలు హాయిగా, సంతోషముగా ఉంటారు. ప్రొటెక్స్ మిమ్మల్ని రోజంతా తాజాగా మరియు చల్లగా ఉండేలా ఉంచుతుంది. మీకు ప్రైవేట్ పొదుపు చేకూరుస్తుంది కూడా.



పిల్లల మృదువైన చర్మమునకు హాయినిస్తుంది



ఎండ గాడ్పుంనుండి రక్షణనిస్తుంది

నేడే ఒక డబ్బాను కొనుక్కోండి!
ప్రొటెక్స్ అన్నింటికీ పనికివచ్చే టాల్కం పౌడరు

# నైట్ ఫ్రెండ్

ఎక్కువ. ఫ్రీ క్వార్టర్సు. దొరికితే బాగున్ను. మా దరిద్రం తీరిపోతుంది'' అన్నాడు ఆశగా.

''అవును.''

''అందుకే ప్రయాసపడుతున్నాను. ఆ ఆఫీసు హెడ్ క్లార్కు నాకు బాగా తెలుసునండీ. కాని అతనేం చేయలేనంటున్నాడు. వాళ్ళ మేనేజరు ఎవరిమాటా వినడట. కాని...''

''కాని?''

''అడ్వకేట్ సీతారాంగారని ఒక రున్నారు. వారి మాటైతే ఆ మేనేజరు తప్పక వింటాడట. వినడమేమిటి, వారు చెప్పాలేగాని వినితీరతాడట.''

''వారితో మీకు పరిచయం లేదా?''

''ఉహూ! వారితోనే గాదు, వారిని తెలిసిన వారెవరితోనూ నాకుపరిచయంలేదు. అయినా...''

''అయినా?''

''సీతారాం గారి భార్య క్లబ్బు స్నేహితురాలిని మా అక్క ఎరుగునట. ఆవిడను తీసుకుని సీతారాం గారి ఇంటికి వెళ్ళి ప్రయత్నిస్తానంది. చూద్దాం, ఏమౌతుందో'' అన్నాడు.

నేను వెంటనేవాచీచూసుకున్నాను. లేచాను. ''వెళ్ళొస్తానండీ! చిన్న పనుంది'' అని కదిలాను.

''టైమెంతయింది?'' అడిగాడు.

''తొమ్మిది కాలేదు'' అని వెళ్ళిపోయాను.

''అరె! ఉండండి, నేనూ వచ్చేస్తాను'' అని అతనన్న మాటకూడా నేను వినిపించుకోలేదు. ఒక దృష్టిలోపడి, అసలు నా ఉనికినే గమనించే స్థితిలో లేను నేనప్పుడు. కారణం?

అదే కంపెనీలో నాకూ ఇంటర్వ్యూ వచ్చింది. సీతారాంగారు నాకు పరిచితులేకాదు, అత్యంత సన్నిహితులుకూడా. ''అవకాశం వచ్చినప్పుడు చెప్పు. సాయంచేస్తాను'' అన్నారొకమారు. వారికీ, సుజనా డ్రగ్స్ మేనేజరుగారికీ ఉన్న స్నేహం తెలుసుకొని ఆ సాయంకాలమే నేను సీతారాం గారిని కలుసుకొని వారి సహాయం అర్థించాను. వారు వెంటనే, నా సమక్షంలోనే ఆ మేనేజరుకు ఫోన్‌చేసి నా గురించి చెప్పి, వాగ్దానం తీసుకున్నారు కూడా. అంటే నా విషయంలో ఇక సందేహం మేమీలేదు. నేను సెలక్టయి తీరతాను. కాని ఇప్పుడు విలీల్ సంగతేమిటి? అదే కంపెనీలో అతనికీ ఇంటర్వ్యూ వచ్చింది. రేపు ఇద్దరమూ అక్కడ కలుసుకుంటాము. ఇంటర్వ్యూకు హాజ రవుతాము. నేనుసెలక్టయిపోతాను. అతను కాదు. కాని అతను నిరుద్యోగి. ఎన్నో బాధల మధ్య ఉన్నాడు. ఎంతో ఆశతో ఉన్నాడు. స్నేహితుడుగా అతనికి నేనే సహాయమూ చేయలేక పోగా, పరో విధంగా అతనికి ద్రోహం చేస్తున్నట్టు అనిపించింది. కాని అలా జరగకూడదు. అవకాశం ఉన్నంత మేరకు అతనికి సహాయపడే తీరాలి—అనుకున్నాను.

సీతారాంగారు తొమ్మిదయితే ఇల్లు విడిచి ఒక దగ్గరికి వెళ్ళిపోతారు. ఉదయానికి గానీ మళ్ళీ వారి దర్శనం దొరకదు. వేగంవెళ్ళి వారిని

కలుసుకుందామన్న ధ్యాసతోనే పరుగుతీశాను. కాని, అలా హడావుడిగానేను వెళ్ళిపోవడం విఠల్‌లో ఏలాటి అభిప్రాయానికి దావిచ్చి ఉంటుందో ఆలోచించలేక పోయాను. వ్యవధి లేదు. నిమిషం వ్యర్థమైనా సీతారాంగారిని నేను కలుసుకోలేను. కలుసుకోక నేను చేయగలిగిందేమీ లేదు. విఠల్ పరిస్థితులన్నీ వారితో చెప్పి, ఎలాగన్నా వారిని ఒప్పించి, నాగురించి చేసిన రికమెండేషనును కాన్సిలు చేయించి, ఆస్థానే విఠల్ గురించి చెప్పి ద్దామని నిశ్చయించుకొని వెళ్ళాను. కాని సీతారాం గారు దొరకలేదు. ఏంచేసేదిక? కాని అప్పుడు నేను చేసిన పనికి నన్ను నేనే నిందించుకుంటూ బాధపడసాగాను. అప్పుడే విఠల్‌తో పరిస్థితి చెప్పి, "ఇదబ్బాయి, జరిగిన సంగతి. ఇదీ నా ఉద్దేశం. ఏంచేద్దామంటావు?" అని అతన్ని నావెంట తీసుకుని వచ్చి ఉంటే ఎంతో బాగుండేది. నాతొందర నాదే అయిందిగాని, మరే ఆలోచనా బుర్రలో జొరబడలేదు.

మర్నాడు ఉదయమే సీతారాం గారి ఇంటికి వెళ్ళి పహరా కాయడం మొదలు పెట్టాను. తొమ్మిది గంటలకు తెలిసింది—సీతారాంగారు ఊరికి వెళ్ళారు, వారానికిగాని తిరిగిరారని. నాతల తిరిగిపోయింది. దానితో ఏం చేయడానికీ తోచ లేదు. నేను చేసిన మరో పొరపాటు: ఎన్నో విష యాలు తెలుసుకున్న నేను విఠల్ ఇల్లెక్కడో తెలుసుకోలేదు. అదన్నా తెలిసి ఉంటే విఠల్‌ను కలుసుకొని నా బాధచెప్పి, అతని ఆలోచనతో ఏదన్నా చేయగలిగి ఉండేవాడిని. కాని ఇప్పుడేం చేయాలి? నేను ఇంటర్వ్యూకువెళ్ళడంమానేస్తే? అవును. అదొక్కటే మార్గం. కాని నేను మానేసి నంతలో విఠల్ సెలక్టవుతాడని నమ్మకం ఏమిటి? నేనంటే మెట్రిక్యులేషన్ పాసయిన వాణ్ణి. అతను బి.ఏ. గ్రాడ్యుయేట్. కాని తక్కినవాళ్ళు ఎలాటివారో? చదువు సంధ్యల్లో విఠల్‌కన్నా ఎక్కువైన వారయితే విఠల్‌కూ దక్కదా దాన్ని. నాకూ దక్కదు. మధ్య మరొకడెవడో తన్నుకు పోతాడు. కాని అలా జరగకూడదు. విఠల్ సెలక్టయి తీరాలి. నేను సాయపడాలి.

మజనా డ్రగ్స్ కంపెనీ సెక్రటరీతో నాకు పరిచయం ఉంది. అతన్ని కలుసుకుని ఏదో చేద్దా మని ఆ కంపెనీకి బయలుదేరాను. దారిలోనే కలిశాడతను. తక్కిన అభ్యర్థుల గురించి వివరా లడిగాను.

"ఏమో! సరిగా తెలియదండీ. అయినా మీ కేం భయం? ఛాన్సుమీదేగా" అన్నాడు. ఆముందు రోజు సాయంకాలం సీతారాంగారు వాళ్ళ మేనేజర్ గారికి ఫోను చేసి చెప్పడం సంగతి అతనికి తెలియదు కాని, ఆ ఉదయాన్నే సీతారాంగారు వాళ్ళ ఆఫీసుకు వచ్చారట. మేనేజరుతో మాట్లాడారట. అప్పుడు మేనేజరుగారు సెక్రటరీని పిలిచి ఫైలు తెమ్మని చూసి సీతారాంగారికి హామీ ఇచ్చారట. ఆ సంగతి ఇతను విన్నాడు. కాని పరిస్థితిని నేనతనికి చెప్పి, విఠల్‌కు ఎలాగన్నా సహాయం చేయమని కోరాను. "సరే, చూద్దాము. ఒక పనిమీద వెళ్ళుతున్నాను. అరగంటలో తిరిగి వస్తాను. మీరు కంపెనీ దగ్గర ఉండండి. అప్పుడాలోచిద్దాము, ఏమి చేయాల్సిం దీ" అన్నాడు. సరేనని ఆ అరగంటా అక్కడా ఇక్కడా తిరిగి, కంపెనీకి వెళ్ళాను. సెక్రటరీ అప్పటికింకా రాలేదు. అతని గదిలోకి వెళ్ళి తిరిగి వచ్చేస్తుంటే ఆ పక్కనున్న హెడ్‌క్లార్క్ "అదిగో అతనే కామేశ్వరరావు" అనడం విని అటు చూశాను. నన్ను ఉద్దేశించి ఎవరితోనైతే ఆమాట అన్నాడో వారు వేరెవరో కాదు. నా మిత్రుడు విఠలే. అతన్నక్కడ చూసి స్తబ్ధుణ్ణయిపోయాను క్షణకాలం. సీతారాంగారు రావడం, మేనేజరు వారికి మాట ఇవ్వడం, నాకు ఉద్యోగం తప్పక వచ్చే సూచ నలు ఉండడం వీరికి తెలిసి, ఆ సంగతి విఠల్‌తో చెబుతూ ఉండి ఉండాలి. సమయానికి నేను రాగా ఆ అదృష్టవంతుడు తనే అని నన్ను చూపించి ఉంటాడు హెడ్‌క్లార్క్.

విఠల్ అనూహ్య దర్శనానికి నేనెంత విస్మ యం చెందానో నన్ను చూసి అతనూ అంత చకితు డయ్యాడు. నా దగ్గరికి వచ్చి, "మీరా!" అన్నాడు.

"అవును. కాని చూడండి, విఠల్. నేను....." ఏదో అనబోతున్నాను.

"పైకి వెళ్ళి మాట్లాడుకుందాం, పదండి" అన్నాడు. నిజమే. ఆఫీసులో మాటలేమిటి? వరం డాలోకి వచ్చాము.

"మీకూ ఇంటర్వ్యూ వచ్చిందా, రావ్‌జీ?" అన్నాడు.

"అవును, విఠల్. కాని..."

"ఆ విషయం రాత్రి నాతో చెప్పలేదేం, రావ్‌జీ? నేను ఈర్ష్య పడతాననుకున్నారా?" అన్నాడు బాధగా. నా తల తిరిగిపోయింది.

"క్షమించండి, విఠల్‌గారూ! చెప్పకపోవడానికీ, వెంటనే అలా వెళ్ళిపోవడానికీ కారణం..."

"నాకు తెలుసు, రావ్‌జీ! నేనూ రంగంలో ఉన్నానని తెలిసి బాధ పడ్డారు" అని, బాధగా తల పంకించి, "మీపేరు నాకు తెలియదు, రావ్‌జీ! లేకుంటే మీరు చెప్పకుండానే నేను గ్రహించి ఉండేవాణ్ణి. నాకీ బాధ, మీకా ఇబ్బందీ ఉండేవే కావు" అన్నాడు.

నేను చలించిపోతూ, "అదికాదు, విఠల్! జరిగిన సంగతి వేరు" అంటుండగా "నాకు తెలుసు, రావ్‌జీ! త్యాగంచేయలేకపోయినా, అసూయ పడలేను. ఆ సంగతి మీకు తెలియదు. మనిషిని గౌరవిస్తాను. ఆ గౌరవాన్ని ప్రేమిస్తాను. కాని మీరు నన్నర్థం చేసుకోలేక పోయారు" అని కను రెప్పలల్లార్చి, "క్షణికమే అయినా మన స్నేహాన్ని ఉదాత్తంగానే ఉంచండి, రావ్‌జీ! ఈర్ష్యాద్వేషాలతో మటుకుమలినపరచవద్దు. అదే నావిన్నపం" అని గబగబా వెళ్ళిపోయాడు. నేను నిర్విణ్ణుణ్ణయి పోయాను. కోలుకుని, "విఠల్! విఠల్!" అని పిలుస్తూ అతనివెంట పడ్డాను. కాని అతను అంద లేదు. కారణం? అతను పరుగెత్తనూ లేదు; నేను పడిపోయి కదలలేక ఉండిపోనూ లేదు. రోడ్డు దాటిపోయాడతను. నేను దాటబోగా సరికి ఓకారు అడ్డం వచ్చింది. దానివెంట మరో


**MATRIMONIAL**

23 సంవత్సరముల క్షత్రియ అవివాహితయువకునకు జీవిత సహచారిణిగ ఒక విధవ కావలెను. ఫొటో పంపుచు బాక్సు నం. 431W, C/o 'ఆంధ్రప్రభ' సచిత్రవారపత్రిక, మద్రాసు-2. కు వ్రాయండి.

# మీరు బాధపడుతున్నారా?

మీరు స్త్రీలైనా, పురుషులైనా మీ అంతరంగిక సమస్య లెన్నో ఉంటాయి. సిగ్గుచేత కాని, పదిమందికి తెలియడం యిష్టం లేకనో మీలో మీరు కృంగి, కృశించి చీకాకు పడవచ్చు! మీ మనసులో బాధ, వ్యథ నిర్భీతిగా వ్రాయండి. ఏ పరిస్థితులలోను మీ పేరు కాని, వివరంకాని బయటపెట్టబడదు. తోచిన ఉచిత సలహా మీరు పొందవచ్చు. సమాధానానికి 60 పైసల స్టాంపులు పంపగలరు. ఏదైనా వివరాలు సేకరించవలసి వచ్చినా ప్రయత్నించగలము.

నేడే వ్రాయండి. 'పెంకిపిల్ల'

సచిత్ర మాసపత్రిక, విజయవాడ — 3.

ప్రతినెలా చదవండి !

ఏజెంట్లు లేనిచోట్ల ఏజెంట్లు కావాలి.



## నైట్ ఫ్రెండ్

కాదు. వెనకనే ఓలారీ. ఇలా ట్రాఫిక్ బంధం నన్ను నిలబెట్టేసింది. ఈ అవాంతరాలన్నీ దాటాక వెళ్ళబోయేసరికి కదలబోతున్న సిటీబస్సెక్కి అతను వెళ్ళిపోయాడు. నేను కింకర్తవ్యతా మూఢుడినై దిక్కులు చూస్తూ ఉండిపోవలసి వచ్చింది.

అనుకున్నంతా అయింది. అతను నన్నర్థం చేసుకోలేక పోయాడు. పోగా అతన్ని నేనర్థం చేసుకోలేదనీ, ఈర్ష్యాద్వేషాలతో అతన్ని బాధ పెట్టాననీ ఊహించుకున్నాడు. మనసు పాడు చేసుకున్నాడు. జరిగిన సంగతులు కూడా అతని ఊహకు అనుగుణంగానే ఉన్నాయి. ఎలాగైనా నన్ను అర్థం చేసుకోవచ్చు. నాటిరాత్రి అతను అందించిన వివరాలు ఆధారంగానే పరిస్థితిని అర్థం చేసుకుని సీతారాంగారినికలుసుకుని ఇన్‌ఫ్లుయెన్స్ చేసుకున్నానని కూడా తలచవచ్చు. ఎలా అనుకున్నా బాధలేదు కానీ, అతను వెళ్ళుతూ చేసిన విన్నపమే నన్ను కుంగదీసింది. అతన్ని కలుసుకోవడానికి నేను చేసిన ప్రయత్నాలేవీ ఫలించలేదు. అతని ఇల్లు తెలియకపోతే పోనీ, వాళ్ళక్కగారి పేరన్నా తెలిసి ఉంటే ట్రెయినింగు స్కూలుకు వెళ్ళి ఎలాగో ప్రయత్నించవచ్చు, అతన్ని గురించి. కాని పేరు తెలియకుండా ట్రెయినింగుస్కూలుకు వెళ్ళి, వాస్తర్సందరినీ "ఎవరమ్మా మీలో విఠల్ అనే తమ్ముడు గలవారు?" అని అడగడం ఎంత భావ్యమో, ఆచరణీయమో, సభ్యతగా ఉంటుందో నేనాలోచించలేకపోయినా, ఆపని మాత్రం చేయలేకపోయాను. అతన్ని కలుసుకుందామనీ; కలుసుకుని క్షమాపణ వేడుకుని, నన్ను అర్థం చేసుకునేలా చేద్దామనీ ఇతరత్రా నేను చేసిన ప్రయత్నాలు ఒకటే రెండూ కావు. అవేవీ ఫలించలేదు కూడా.

అయితే మరోవిధంగా—పరోక్షంగా—అతన్ని నేనెరిగి ఉండీ అతన్ని కలుసుకోలేక పోయానన్న సంగతి ఆ ఘటన జరిగిన ఆరు నెలలకు తెలిసి, నన్ను మరీ బాధ పెట్టింది. మా మేనత్తావాళ్ళు ఆ ఊళ్ళోనే ఉండేవారు. ఎప్పుడోగాని నేను వాళ్ళింటికి వెళ్ళేవాడిని కాదు. అదీ ఆదివారాలు మాత్రమే వెళ్ళేవాడిని. మా మరదలు లలిత ప్రైవేటుగా మెట్రిక్ చదివేది. ఆమెకుట్యూషన్ చెబుతుండేవాడు, పాండురంగ. నేను వాళ్ళింటికి వెళ్ళేది ఆదివారం. ఆరోజు ట్యూషను ఉండదు. అయితే నేనతన్ని చూడక పోయినా అతని గురించి వినేవాడిని. లలిత ట్యూటరు చాలా మంచివాడనీ, తెలివైన వాడనీ, మా వదిన చెబుతుండేది. అతను కవి, గాయకుడన్న విషయం వారికి తెలియదు. లలితకు తెలిసినా ఎవరికీ చెప్పలేదు. అదన్నా తెలిసి ఉంటే ఆ పాటలను బట్టి అయినా ఆ పేరు


# 1964-65 బోనసు వత్సరం!

ఎల్ఐసి వారి ఆస్తుల ఐదవ మదింపు 1965 మార్చి 31వ తేదీకి జరుగుతుంది. ఆ మదింపు తేదీనాడు పూర్తి భీమా మొత్తానికి అమలులో వున్న లాభాలతోగల పట్టాలన్నీ లాభాలలో భాగం పంచుకొనుటకు అర్హత కలిగి వుంటాయి.

1963 మార్చి 31వ తేదీకి జరిగిన నాల్గవ మదింపువల్ల ప్రకటించిన హెచ్చు బోనసు రేట్లు యీ క్రింది విధంగా వున్నాయి:

| పూర్తి జీవిత భీమా: | ఎండోమెంటు భీమా: |
| --- | --- |
| రు 17.50 వెయ్యికి సాలుకి | రు 14.00 వెయ్యికి సాలుకి |

1965 మార్చి 31వ తేదీనాడు పూర్తి భీమా మొత్తానికి మీ పట్టా అమలులో వుండేలా చూడడం మీకే లాభదాయకం. ఆ తేదీకి ముందుగానే లాభాలతోగల పట్టాను తీసుకొనడంకూడా ప్రయోజనకరం. ఎందువల్లనంటే, యీ క్రొత్త పట్టా ఒక సంవత్సరం బోనసుకు అర్హత కలిగి వుంటుంది.

మీరు భీమా చేసిననాడే మీకు రక్షణ

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

AAP/LIC/AB22 TEL

రంగణ్ణి నా విఠల్‌గా ఎప్పుడో తెలుసుకుని ఉండే వాడిని. కానీ ఏ అవకాశమూ నాకు అందకుండా పోయింది.

అతను గురువు, లలిత శిష్యురాలు. అది అందరికీ తెలిసిన అనుబంధం. కానీ వారి మనసుల బంధాన్ని ఎవరూ ఊహించలేక పోయారు. లలిత ప్రేమించిందతన్ని. అతనూ ప్రేమించాడు కాని, "నేను ప్రేమిస్తాను, లలితాదేవీ! కాని ఎలా నా ప్రేమను వ్యక్తం చేసుకొనేది? ఏవిధంగా దాన్ని బలీయం చేసుకునేది? ఇప్పట్లో నేను వివాహం చేసుకోవడమన్నది అసంభవం. బాధ్యతలూ, బరువులూ ఉన్నవాడినే కాక, నిరుద్యోగిని. జీవితానికో ఆలంబన లేదు. అలాటప్పుడు అర్ధాంగినెలా ఆశించేది? ఆ అదృష్టానికెలా నోచుకొనేది? ఆ అవకాశం వచ్చిన నాడు ఎన్ని చిక్కులయినా ఎదుర్కొని, మిమ్మల్నే వివాహం చేసుకుంటాను. అయితే అంతవరకు మీరు కన్యగా ఉండకపోవచ్చు. విధి భిన్నమై, మీరు దూరం కావచ్చు. అలా అయిన నాడు నేను జీవితాంతం అవివాహితుడుగానే ఉండిపోతాను. మీ ప్రేమలో, మీస్మృతినే పూజిస్తూ అభాగ్యజీవితం గడుపుతాను. అంతే" అనేవాడట. ఎంత గొప్ప ప్రేమ అతనిది!

అయితే ఈ వ్యవహార మెవరికీ తెలియదు. అనుమానమూ లేదు. ఉంటే ఈనాడు నాకీ బాధే ఉండేది కాదు. ఇంటర్వ్యూ సంగతి లలితతో చెప్పాడతను.

"మీరు తప్పకుండా సెలక్టవుతారు" అన్నదట లలిత. "చెప్పలేము, లలితాదేవీ!" అన్నాడట!

"ఏం? మీకన్నా వారి చదువు లెక్కువా? తెలివి ఎక్కువా?"

"అవి రెండూ ఎవడిక్కావాలి? వాళ్ళ చదువు నాకంటే తక్కువే. కాని, వాళ్లెవరైనా రికమెండేషను తెచ్చుకుంటే మనపని తక్కువగాక ఏమవుతుంది?"

"అలా ఎప్పటికీ కాదు. అంత గుడ్డిగా ఉద్యోగం ఇస్తాడా ఆ ఆఫీసరు? ఎవడో చెప్పాడని గవ్వని గద్దెక్కించి రత్నాన్ని పారవేస్తాడా ఎవడైనా? ఊహుం. మీరు తప్పకుండా సెలక్టవుతారు. నాకు నమ్మకముంది."

"నేను కోరేదీ అదే, లలితాదేవీ! మీ నమ్మకమే నానమ్మకం" అన్నాడట. ఇంటర్వ్యూకు వెళ్ళాడు. ఆ సాయంకాలంగాని, మర్నాడుఉదయంగాని అతను లలితకు కనిపించలేదట. ఏమైందో అని ఆమె గాభరా పడ్డదట. మర్నాడు సాయంకాలం వచ్చాడట.

"ఏమైంది?" అడిగిందట లలిత.

"ఏమీ కాలేదు. నేనసలు ఇంటర్వ్యూకే హాజరు కాలేదు" అన్నాడట.

"అదేం?"

"నిన్ననే చెప్పాను, లలితాదేవీ! మనిషికి మనిషిగా ఈరోజుల్లో విలువలేదు. ఎవరికి ఉద్యోగం వచ్చేదీ నిశ్చయమై పోయింది. అలాటప్పుడు ఇక దేనికి, మనం హాజరు కావడం? అనవసర శ్రమా, కాలయాపనా. అందుకే వెళ్ళాలనుకోలేదు" అని చెప్పాడట. హెడ్‌క్లార్కు తనతో చెప్పిన సంగతులూ చెప్పాడట. మండిపడింది లలితాదేవి. ఆ ఆఫీసరునూ, రికమెండేషన్ తెచ్చుకున్న వ్యక్తినీ తిట్టిపోసిందట. ఎవరిని తిట్టినా అతను ఏమనలేదటగానీ, కాండిడేటును తిట్టబోయేసరికి అతను వారించిఅన్నాడట—"తిట్టకు,లలితాదేవీ!ఆ స్థితిలో మనమున్నా అంతే. భవిష్యత్తుపై ప్రతివాడికీ ఆశ ఉంటుంది. అది తీరడానికి ఎవరికనువైన ప్రయత్నాలు వారు చేసుకుంటారు. అదీగాక అతను నా మిత్రుడు. అతనిపై నింద నేను సహించలేను" అని. అంతేగాని మరేమీ చెప్పలేదట. అక్కడితో అది అయింది. అతను వస్తూ పోతూ ఉన్నాడు. ట్యూషను చెబుతున్నాడు. నాలుగు నెలల తర్వాత విఠల్ అక్కగారికి ఆ ఊరి నుండి బదిలీ అయింది. కుటుంబమంతా వారి వెంట వెళ్ళిపోవలసి వచ్చింది. కాని లలిత పరీక్షల కారణంగా అతను మరోవారం అక్కడే ఉన్నాడట. ఆ వారం రోజులూ తిండి తిప్పలు వారింట్లోనే. నా దురదృష్టం ఏమిటో ఆ రోజుల్లో నేనసలు ఆ చాయలకే పోలేదు. లలిత పరీక్షలైనాయి. విఠల్ వెళ్ళిపోయాడు. పోతూ, "ఇప్పుడూ అదే అంటున్నాను, లలితాదేవీ! నేను చాలా దౌర్భాగ్యుణ్ణి. విధి ఎటూ నన్ను కనికరించకుండా ఉంది. అవకాశం వచ్చిననాడు రెక్కలు కట్టుకుని వచ్చి మీముందు వాలతాను. కాని మీరు నన్ను అన్యాయం చేయకండి" అన్నాడట. లలిత మహాబాధతో అతనికి వీడ్కోలు పలికింది. అతను వెళ్ళిపోయాడు. ఆమె ఉండిపోయింది. కాని ఆమె మనసు అతనివెంటే వెళ్ళిపోయింది. లలితకు మిగిలింది వ్యథమాత్రమే. అదీ మూగబాధ.

లలిత నాకెన్నడో వాగ్దత్తమైన వధువు. వివాహ నిశ్చయానికి ప్రయత్నాలు చేయబోయేసరికి లలిత తన అయిష్టాన్ని సూచించింది. కారణం మాత్రం ఎవరికీ చెప్పలేదు. కాని నేను బాధపడి కారణం చెప్పమని బలవంతం చేసేసరికి తననపార్థం చేసుకోనని వాగ్దానం గ్రహించి, ఇదంతా అప్పుడు వివరించింది. విని స్థాణువునే అయ్యాను. లలిత స్థైర్యమూ, ధైర్యమూ కలది కాబట్టి మనసు బయట పెట్టగలిగింది. అదే మరొకరైతే తమ దుఃఖాన్ని తమ మనసులోనే ఇముడ్చుకుని కుంగిపోతూ శేష జీవితాన్ని అశాంతిమయం చేసుకునే వారు. కాని లలిత నన్ను రక్షించింది. ఉద్యోగ విషయంలో అతన్ని నేను మోసపుచ్చానని అపోహపడి మనసు పాడుచేసుకుని, దూరమై పోయాడు. ఇప్పుడిక లలితనే నేను పెళ్ళి చేసుకుని ఉంటే— అతను వస్తే, నన్ను చూస్తే ఎలా ఉంటుంది అతని మనసు? నన్ను క్షమించలేడు. నేనతని ముఖమూ చూడలేను. కాని లలిత నన్ను రక్షించింది. లలితతో చెప్పాను— ఆమె ప్రియుడు నాకు మిత్రుడేననీ, నేనూ అతని కోసమే ఎదురు చూస్తున్నాననీ. అయితే మా మధ్య

(తరువాయి 62 వ పేజీలో)


## తెల్ల వెంట్రుకలుండవు

హెయిర్‌డైతో కాదు. సెంటు చేర్చబడిన మా ఆయుర్వేద తలనూనె తెల్లజుట్టును నిగనిగలాడే నల జుట్టుగ చేస్తుంది. ఇది మెదడుకు, కళ్ళకు టానిక్కు. ఒకసారి వాడి చూడండి. మీరు పూర్తిగ సంతృప్తి పొందుతారు. వెల రు. 10/— పూర్తి కోర్సు రు. 25/—

**SHYAM AYURVED BHAVAN,**
**No. 52, P.O. Katri Sarai (Gaya).**

ఉచితం! ఉచితం!!

## తెల్లమచ్చలు

మా ప్రఖ్యాతివహించిన దాగ్‌సాఫా ప్రత్యేక ఔషధము తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం. నుండి ప్రఖ్యాతి వహించియున్నది. మూడురోజులు వాడినంతనే మచ్చలను తెలుపుదనం, కొన్నిరోజులలోసమూలంగానాశనము చేయగల శక్తి కలిగి ఉన్నది. ఉచితంగా ఒకపాకెట్ మందుయివ్వబడును.నకలును చూచిమోసపోకండి.

**NATH PHARMACY,**
**P.O. Katrisarai (Gaya).**

## శుభవార్త

**డాక్టర్లకు సాధ్యంగాక వదలి వేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును.**

మధుమేహము, రక్తపు పోటు. కుష్ఠు.బొల్లి. కేన్సర్. క్షయ. సంతానము లేనివారు గూడ శ్రీ యోగి గారి చికిత్సవలన సంపూర్ణఫలమును బడయగలరు.

కావలసినవారికి కాయకల్ప చికిత్స చేయబడును. ఈ చికిత్సవల్ల దేహములో వున్న వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యవ్వనము కలుగును వివరములు కోరువారు పోస్టు ఖర్చులకు ఒక రూపాయి పంపవలయును

**శ్రీ యోగాశ్రమము,**
**పి. ఓ. పెదవాల్తేరు, విశాఖపట్టణము.**

జరిగిన గొడవలేవీ చెప్పలేదు. అప్పుడు లలిత "నాకూ అతన్ని చూడాలని ఉంది, బావా! ఉత్తరం వ్రాద్దామనుకున్నాను కాని, ఎలా వ్రాసేది? నలుగురికీ తెలిస్తే ఏమనుకుంటారు? అయినా అతనికిలాటివి నచ్చవు. ఒకసారి వాళ్ళ ఊరికి వెళ్ళి చూసి రాకూడదా, బావా?" అన్నది ఎంతో బాధగా. సరేనని నేను బయలుదేరి వెళ్ళాను. కాని అక్కడా నాకు చుక్కెదురే అయింది. అప్పటికి వారం క్రితమే విశాల్ ఉద్యోగాన్వేషణకై రౌర్‌కేలా వెళ్ళిపోయాడట. అడ్రసు ఇమ్మని

## నైట్ ఫ్రెండ్

(25 వ పేజీ తరువాయి)

కోరాను. "వెళ్ళాక మాకూ ఇంతవరకూ ఉత్తరాలేవీ వ్రాయలేదు, బాబూ! ఎక్కడ దిగాడో, వెళ్ళినపని ఏమయిందో తెలియదు" అన్నారు అతని అక్కగారు. తెలిసిననాడు నాకు తెలియపరచమని నా అడ్రసు వారికి ఇచ్చి వచ్చేశాను. లలితకు చెప్పాను.

"ఫర్వాలేదు, బావా! అక్కడ అతనికి తప్పకుండా ఉద్యోగం దొరుకుతుంది. ఇక్కడిలా అక్కడ గొడవలేమీ ఉండవు. మనిషిని గౌరవిస్తారు. చదువునూ, నైపుణ్యాన్నీ గుర్తిస్తారు. స్వార్థపరులు అక్కడా, ఇక్కడా ఉన్నా, ఇంత ఘోరం కాదక్కడ" అన్నది లలిత. అప్పుడు నేనెంత మూగబాధ అనుభవించాలో అంతా అనుభవించాను. రోజులు, నెలలు గడిచాయి. విశాల్ అక్కగారి దగ్గరినుంచి నాకే కబురూ రాలేదు. విశాల్ గురించి వారికింకా ఏమీ తెలియలేదా? నా గురించి వారు మరిచిపోయారా? లలిత పట్టిడితో మరోకసారి నేనే అక్కడికి వెళ్ళాను. నాటికీ, నేటికీ విశాల్ నుండి వారికి ఉత్తరాలు రాలేదట. అతని అక్కగారు ఎంతో బాధపడుతూ చెప్పారు: "అసలు ఉన్నాడో, లేదో అని భయంగా ఉందండీ, విశాల్ అలాటివాడు కాదుగాని, పరిస్థితులనుబట్టి ఎలా మారినా మారవచ్చని భయం వేస్తోంది." ఆ మాటతో చాలా దారుణంగా కుంగిపోయాను నేను. లలిత పరిస్థితి నేను వర్ణించలేను. రోజులు గడుస్తున్నాయి. నెలలు గడుస్తున్నాయి. సంవత్సరాలే గడిచి పోతున్నాయి. విశాల్ రాక లేదు. జాడ తెలియదు. నాకు శాంతి లేదు. లలితకు పెళ్ళిలేదు. అయినా నిరాశలేదు ఎవరిలోనూ.

"అతను వస్తాడు ఏదో ఒకనాటికి. ఎంతో ఆశతోనే వస్తాడు. కాని అప్పటికి నేను వివాహితనైతే అతనికేమని స్వాగతం పలికేది? ఎలా అతని ముఖం చూసేది? ఏమని అతని కన్నీరు తుడిచేది? అందుకేనేనువివాహంచేసుకోలేను. అతన్నేమరో, అతని స్మృతిని పూజిస్తూ, జీవితాంతం ఆశతోనే నిరీక్షిస్తుంటాను. నిరాశనూ, నిస్పృహనూ పెంచుకోను. అతన్ని అన్యాయం చేయలేను" అని లలిత; "ఏదో నాటికి అతను వస్తాడు. నా మనసు అతనికి విప్పిచెప్పి 'క్షణికమే అయినా మన స్నేహాన్ని ఉదాత్తంగా ఉంచుకొందాము — ఈర్ష్యా ద్వేషాలతో నింపి మలినపరుచుకోవద్దు' అని కోరి, ఆ కోరికను మన్నింప జేసుకుని జీవితంలో ఒక్కడైనా ఆప్తమిత్రుణ్ని మిగుల్చుకుందాము" అని నేను; "పరిస్థితులిప్పుడెంతో మెరుగయ్యాయి. అయినా ఎవరికీ సుఖశాంతులున్నవి లేవు. అంతా నీతోనే ఉంది. నువ్వులేని ఈ ఇల్లు ఇల్లేకాదు. నిన్ను మేము మరిచిపోలేనట్టే నువ్వూ మమ్మల్ని మరవక ఏనాటికైనా తిరిగి వస్తావనే ఆశిస్తూ, నిరీక్షిస్తున్నాము" అని విశాల్ అక్కావాళ్ళూ — అందరం ఎదురు చూస్తూనే ఉన్నాము. ఎవరి బాధ వారిది. లలిత బాధ, విశాల్ ఆత్మీయుల బాధా నాకు తెలుసు. కాని నా బాధ వారికి తెలియదు. అందుకే ఎవరికీ చెప్పుకోలేని వేదనతో, జీవితంలో ఎప్పటికైనా, ఎక్కడైనా తటస్థపడతాడా లేదా అని నిరంతరం యోచిస్తూ, నిరీక్షిస్తున్నాను.

రెండు నెలలు, అదీ రోజుకో గంట మాత్రమే అతనితో నాకు స్నేహం. అయినా అతను నా జీవితంలో వహించిన పాత్ర ఎటువంటిది! అందుకే అతనికోసం నాకీబాధ. ★

## గృహవైద్యం

(35 వ పేజీ తరువాయి)

ప్రమాదం ఉంటుందేమో?"

"అబ్బ! ఎంత సమస్య! దానికేం? భోజనం ముందు త్రేపువస్తే అది ఈ ఘృతం త్రేపే అయిందనుకోండి. రెండు పూటలు భోజనం మానేసి, ఉత్త మజ్జిగ తాగి ఊరుకుంటే అలాటి ప్రమాదం ఏమీ ఉండదు. లేదా తక్రారిష్టం ఒక అర ఔన్సు నీళ్లలో వేసి రెండు పూటలు ఇస్తే ఆ బాధ కట్టేస్తుంది."

"సరే. ఇలా ఇరవై ఒక్కరోజా. ఈ—తరువాత?" అని అడిగాను నేను.

"తరువాత బ్రాహ్మీ ఘృతం పైన చెప్పినట్టే ఇరవై ఒక్క రోజులు ఇస్తాను."

"తరువాత?"

"తరువాత— ఇంకా కుదరకపోతే 'శిరోవస్తి', లేదా 'ధారా' చికిత్సలు ఉన్నాయి. అవి వైద్యులు చెయ్యవలసినవి. వాళ్ళ చేతుల్లో పెట్టేస్తాను" అని నిశ్చయించింది భోపాసనం.

"నారాయణ నారాయణ!" అన్నాను నేను.

"నారాయణుడు లేడు; గోవిందుడు లేడు. లెండి లెండి" అని తొందర పెట్టింది.

ఆసవాలు, అరిష్టాలు చెయ్యాలంటే లైసెన్సు, పర్మిట్, కోటా ఉన్నవాళ్లే చెయ్యాలి. ఇంకెవరూ చెయ్యకూడదు. ఈ ఘృతం చేసే విధం చెబుతాను.

ఆవునెయ్యి ఎనభై తులాలు, గోమూత్రం అరపడి, గోమయం నీళ్లలో పిసికి వడకట్టినది పావుపడి (మద్రాసుకొలత), ఆవుపాలు ఎనిమిది పడులు, ఆవు పెరుగు రెండు పడులు—ఇవన్నీ ఒకటిగా కలిపి మరిగించాలి. జలాంశం ఆవిరిగా పోయి నెయ్యిలాగా రావాలి. దానిలో వెన్న కాస్తే వచ్చినట్టు అడుగున కొంత ముద్ద దిగుతుంది. ఆ ముద్దమైనంలాగా చేతికంటుకోకూడదు. అంతవరకే ఇది మరగాలి. తరువాత దానిని వడగట్టి భద్రపరుచుకోవాలి. ఆ నెయ్యికే 'పంచగవ్య ఘృతం' అని పేరు.


సరస్వతి ఆకుపసరు మూడున్నర పడులు, దానిలో ఆవునెయ్యి నూట అరవై తులాలు చేర్చి కలపాలి.

పసుపు, ఉసిరిక పప్పు, నల్ల తెగడవేరు పైన ఉండే పొర, కరకకాయ—ఒక్కొక్కటి ఆరు తులాల చొప్పున తూచి కలిపి వెన్నలాగా నూరాలి. ఈ ముద్దను పైన చెప్పిన రెంటిలో కలిపి మరిగించాలి. దీనిలోనుంచి దిగే ముద్ద పైన పంచగవ్యఘృతంలో చెప్పినట్టు మైనపాకం రాక ముందు దింపి వడగట్టి, ఆ నేతిని భద్రపరుచుకోవాలి. అది బ్రాహ్మీఘృతం. ★




లిటిల్స్
గ్రైప్ వాటర్

చంటిబిడ్డలకు ఏడబిడ్డలకు తరచువచ్చే అజీర్ణము మొదలైన ఉదరవ్యాధులను నివారించును. ఉదరమును చక్కబెట్టుటతో పిల్లల ముఖము ఆనందంతో వికసింపజేయును.



తయారుచేయువారు:
లిటిల్స్ ఓరియంటల్ బాం అండ్ ఫార్మక్యూటికల్స్ లిమిటెడ్,
మద్రాసు—2.